జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
మంగళవారం 10 డిసెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

## సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా పండ్ల పంపిణీ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ రూరల్:** సోమవారం మోపాల్ మండలం తానా కుర్దు (తాడేం ) గ్రామ పాఠశాలలో సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కొచన్ పల్లి జలంధర్ రెడ్డి గ్రామ పాఠశాలలో విద్యార్థులకు పండ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ సోనియా గాంధీ చేసిన సేవలు కొనియాడారు. తెలంగాణ ఇచ్చిన దేవత అని అయన అన్నారు. గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలు అర్పించారాని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సాయి కుమార్ గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 95 ఫిర్యాదులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :నిజామాబాద్, డిసెంబర్ 09 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, బోధన్ ఏ.సీ.పీ శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.**



### ఆనాడు బలి దేవత నేడు

# తెలంగాణ తల్లి ఎట్లాయింది

*- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ధన్ పాల్ సూర్యనారాయణ*



ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం రోజున తెలంగాణ తల్లి ఉత్సవాలు ప్రతి సంవత్సరం జరపాలి అనేది బిజెపి తీవ్రంగా ఖండిస్తున్నామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ ఆనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ బలి దేవత సోనియామ్మ అని నేడు ఇటలీ రాణి సోనియామ్మ మెప్పు కోసం ఆమె జన్మదినన్ని తెలంగాణ తల్లి ఉత్సవాలుగా జరుపడాన్ని పూర్తిగా వ్యతిరేకస్తున్నామన్నారు. సోనియా జన్మదినాన్ని తెలంగాణ తల్లి ఉత్సవాలు జరిపితే తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరుల ఆత్మలు గోషిస్తాయన్నారు. నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందిన రోజు సెప్టెంబర్ 17ను అధికారికంగా జరపాకపోవడం పై ఉన్న మతలబ్ ఎంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ విగ్రహం మార్పులో తెలంగాణ ఆస్తిత్వం??తెలంగాణకి ప్రతీక అయినా బతుకమ్మ పెట్టకపోవడం తెలంగాణను అవమానించినట్లే అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ప్రచారంలో ఉన్న శ్రద్ధ తెలంగాణ ప్రజలపైన లేదని,ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలను జోకడంలోనే వాళ్ళ సంవత్సర కాలం గడిచిపోయిందని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు,?హామీలు ఎగవేయడానికే సర్వే పేరుతో,?ఉత్సవాల పేరుతో కాలయాపన చేస్తుందని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన గ్యారంటీల అమలుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేసారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ




## నాగారం రాజీవ్ గృహకల్పలో మంచినీటి సమస్య తీర్చండి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ నగరంలోని నాగారం రాజీవ్ గృహకల్ప అపార్ట్ మెంట్ లో మంచినీటి సమస్య తీర్చాలని ఐద్వా ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేశారు. నాగారం రాజీవ్ గృహకల్ప అపార్ట్ మెంట్ లో దాదాపు 15 రోజులుగా మంచినీటి సమస్య తీవ్రత పెరిగిందని అపార్ట్ మెంట్స్ లో ఉంటున్న వారికి గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఫస్ట్, సెకండ్, థర్డ్ ఫ్లోర్లకి మంచినీరు మోయడం వల్ల చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్కూళ్ళకు వెళ్లే విద్యార్థులు, పనులకు వెళ్లే వారికి మంచినీటి సమస్యతో అవస్థలు పడుతున్నామన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు త్వరగా స్పందించాలని, లేదంటే ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కమిటీ సభ్యురాలు శ్రీదేవి, అపార్ట్ మెంట్ వాసులు పాల్గొన్నారు.

# ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు వసూల్ చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

### - ప్రజావాణిలో మహిళ ఫిర్యాదు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్ :** నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగం ఇస్తానని ఓ మహిళను నమ్మించి ఓ వ్యక్తి రూ.40వేలు వసూలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. నగరంలోని ముజాహిద్ నగర్ కు రజియా సుల్తానా (24) యువతి నర్సింగ్ పూర్తి చేసింది. ఉద్యోగ కోసం ప్రయత్నాలు సాగిస్తుండగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగ నోటిఫికేషన్ లో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. తన వివరాలు తెలుసుకుని ఒకరు ఆమెకు ఉద్యోగం ఇప్పిస్తానని, రూ.లక్షా 50వేలు ఇవ్వాలని డిమాండ్ చేయగా తమది పేద కుటుంబమని, అంత మొత్తం డబ్బు ఇవ్వలేనని సుల్తానా చెప్పడంతో ఆమె నుంచి రూ.40వేలు వసూలు చేసినట్లు తెలిపారు. అయితే ఉద్యోగం విషయమై అడుగగా ముఖం చాటేయడంతో తనకు జరిగిన మోసంపై జిల్లా కలెక్టరేట్ బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు స్వప్నతో కలిసి సుల్తానా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది.

# బాపూజీ వచనలయం ఎన్నికల్లో భారీ మెజార్టీ తో విజయం సాధించిన భక్తవత్సలం (ఢిల్లీ) ప్యానల్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయ ఎన్నికల్లో భక్తవత్సలం (ఢిల్లీ) ప్యానల్ విజయం సాధించింది. ఆదివారం అర్ధరాత్రి వరకు జరిగిన ఎన్నికల లెక్కింపులు హారహెూరి గా సాగాయి. బాస రాజేశ్వర్ ప్యానల్ , భక్తవత్సలం ప్యానల్ లు పోటీ పడ్డాయి. చివరి నిమిషం వరకు నువ్వా నేనా అన్నట్టు సాగింది ఢిల్లీ ప్యానల్ 12మంది కార్యవర్గ సభ్యులు, అధ్యక్షులతో పాటు ఉపాధ్యక్షులు,కార్యదర్శి,కోశాధికారి సంయుక్త కార్యదర్శులు,పదువులను ఢిల్లీ ప్యానల్ క్లిన్ స్వీప్ చేసింది. ఈ సందర్భంగా అధ్యక్షులు భక్తవత్సలం మాట్లాడుతూ మా పైన నమ్మకం ఉంచి అన్ని పదువులకు మా అభ్యర్థులను గెలిపించిన ప్రతి ఒక్క సభ్యుడికి ధన్యవాదములు తెలిపారు. మీకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ని తూచ తప్పకుండ పూర్తి చేస్తామని, బాపూజీ వచనాలయానికి కనీవినీ ఎరగని రీతిలో అభివృధి చేస్తామన్నారు. మాకు అండగా నిలిచినా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

# తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ

### నందిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద మహిపాల్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆర్మూర్ అసెంబ్లీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట ప్రదాత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను గణాంగ నిర్వహించారు. ఈ సందర్భంగా మంద మహిపాల్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్టం కోసం విద్యార్థుల బలిదానాలు కావద్దని ప్రత్యేక తెలంగాణ రాష్టాన్ని ఇచ్చిన మన తెలంగాణ తల్లి సోనియా గాంధీ,ఆమె యూపీఏ చైర్పర్సన్ గా ఉన్నప్పుడు పేద మధ్యతరగతి వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చా ు మహిళలకు రిజర్వేషన్ పెంచిన ఘనత సోనియా గాంధీ ది,ఆమెకు మండల్ కాంగ్రెస్ పార్టీ తరుపున జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో మండల్ నాయకులు పిప్పర్ సాయిరెడ్డి,ఇసూబ్,దమ్మాయి శ్రీను,గొజ్జి రాజేందర్,దేవిదాస్ గౌడ్, వైఎస్ గంగాధర్,దూడ వెంకటేష్,మన్నూర్ భూమేష్,హైమాద్,సిద్దాపూర్ శ్రీను,మేకల గంగాధర్, నసీర్,ఎడ్డీగారి నిఖిల్,గుండు హరీష్,మేరా శ్రీను,బల్గం దశరథ్,సందీప్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :**నిజామాబాద్ జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ దయాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సోనియా గాంధీ చేసిన కృషిని కొనియాడా. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు వివిధ వర్గాలకు సోనియా గాంధీ అందించిన సేవలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు ఆకుల రమేష్,రామకృష్ణ,శ్యాంబాబు,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ



### - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకురాలు, తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ 78వ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులలో ఉన్నతమైన ఆశయాలను దేశానికి ఉన్నతమైన సంస్కృతిని అందించిన వ్యక్తులలో సోనియా గాంధీ ముందుంటారన్నా రు. గెలుపు ఓటములను సమానంగా తీసుకొని అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రతిరోజు దేశ అభివృద్ధి కోసం దేశ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహెూన్నత వ్యక్తి సోనియాగాంధీ అన్నారు. తెలంగాణ ప్రజలు కృతజ్ఞతా భావంతో ఉండాల్సి వస్తే సోనియాగాంధీకి ఉండాలని, ఎందుకంటే 60 సం వత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగులు అమం ీరుల త్యాగాలను గుర్తించిన సోనియా గాంధీ తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు ఆమెకు తెలంగాణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి , నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నుడా చైర్మన్ కేశవేణు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణు రాజ్,మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.





# భీమ్ ఆర్మీ నగర అధ్యక్షులు విజయ్ సాలుంకే ఆధ్వర్యంలో 37వ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక





**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** నిజామాబాద్ భీమ్ ఆర్మీ నగర అధ్యక్షులు సాలుంకె విజయ్ అధ్వరం లో నిజామాబాద్ లోని అంబేద్కర్ కాలనీ 37 డివిజన్లో భీమ్ ఆర్మీ నూతన కమిటీ నియమింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిలా అధ్యకులు మదలే అజయ్, జిల కార్యదర్శ బత్తుల కిష్టయ్య జిలా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్ గైక్వాడ్ అధ్యక్షుడు దీపక్ అడ్కే కార్యదర్శి అరవింద్ వర్కరీ క్యాషియర్ సాయిలు రాజేష్, రాజు, శంకర్, కిషోర్, భీంరావు, నవీన్, అనిల్ తధితరాలు పల్గున్నారు

# ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకురాలు, తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసి నేటి తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కారణమైన సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న ఎన్ ఎస్ యు ఐ నాయకులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, రక్తదానం చేయడం వల్ల ప్రాణదాతలుగా నిలుస్తామని చాలామందిలో ముఖ్యంగా యువతలో రక్తదానం పట్ల చాలా అపోహలు ఉన్నాయని రక్తదానం చేస్తే ఆరోగ్యానికి మంచిది కాదని చాలామంది భావిస్తున్నారని కానీ నిజానికి సంవత్సరానికి మూడు నుండి నాలుగు సార్లు రక్తం ఇవ్వడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉండడంతో పాటు దేశంలో అత్యవసర సమయంలో రక్తం కొరతతో బాధపడే వారి ప్రాణాలకు రక్షణగా నిలుస్తామని కాబట్టి ప్రతి ఒక్కరు రక్తదానాన్ని ప్రోత్సహించే విధంగా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషర్ డిపార్ట్మెంట్ చైర్మన్ శ్రీనివాస్,ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు వినయ్, మాజీ పార్లమెంటరీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పంచరెడ్డి చరణ్,జగడం సుమన్, శివ, సాయికిరణ్, నిఖిల్ రెడ్డి, నరందీప్, శశి, అఖిల్, గంగ ప్రసాద్,రాజు యాదవ్, పోచమగల్లి శివ,శశాంక్,కౌశిక్,ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ

## కాంగ్రేస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్.





**రెంజల్, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి ):**కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకురాలు, తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ 78వ పుట్టినరోజు సందర్భంగా రెంజల్ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టి అనంతరం ప్రభుత్వ పాఠాశాలలోని విద్యార్థులకు అరటి పండ్లను పంపిణి చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులలో ఉన్నతమైన ఆశయాలను దేశానికి ఉన్నతమైన సంస్కృతిని అందించిన వ్యక్తులలో సోనియా గాంధీ ముందుంటారన్నారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకొని అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రతిరోజు దేశ అభివృద్ధి కోసం దేశ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహెూన్నత వ్యక్తి సోనియాగాంధీ అని అన్నారు. తెలంగాణ ప్రజలు కృతజ్ఞతా భావంతో ఉండాల్సి వస్తే సోనియాగాంధీకి ఉండాలని, ఎందుకంటే 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగులు అమరవీరుల త్యాగాలను గుర్తించిన సోనియా గాంధీ తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు ఆమెకు తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జావిదోద్దీన్, సాయిబాబా గౌడ్, సురేందర్ గౌడ్,సాయి రెడ్డి, ధనుంజయ్, వెంకట్, రాములు, రవి, వేణు, అనిల్,కార్తీక్,ఎంల్ రాజు,కిరణ్,రమేష్,కృష్ణ,శంషొద్దీన్, అంజన్న,సాయగౌడ్,సల్మాన్,సాయిలు, పోశెట్టి, గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్క సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో విజయోత్సవాలు చేసుకోవడం సహజమే. విజయోత్సవాలు జరుపుకునే సందర్భంలో తాము ఏం సాధించాం అనేది చెప్పడం మన సంప్రదాయంలో పరిపాటి. అయితే, ఈ సంవత్సర కాలంలో ఏమైనా పొరపాట్లు చేశామా, తప్పుడు నిర్ణయాలు తీసుకున్నామా అని ఆత్మ పరిశీలన చేసుకునే సత్సంప్రదాయం లేకపోవడం పాలక పార్టీలు బలహీనపడడానికి కారణమవుతుందనడం సత్యదూరం కాదు. ఈ విషయంలో బీఆర్ఎస్ ఓటమే ఒక పెద్ద ఉదాహరణ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర నిర్వహించిన ఆ పార్టీ అప్పుడప్పుడు ఆత్మపరిశీలన చేసుకొని ప్రజాభిప్రాయాన్ని అంచనా వేసే పద్ధతి అవలంభించి ఉంటే అంత సులభంగా ఓడిపోయేది కాదు. ఏ పార్టీకైనా ఒక్క విజయం కొంతకాలమే నిలుస్తుంది. పోయిన ఎన్నికలలో చాలా 'హంగులు' ఉన్న భారతీయ జనతా పార్టీ సైతం జాతీయ స్థాయిలో మెజారిటీ సాధించలేకపోయింది. ప్రజలు ఒక పార్టీని ఓడించి, మరో పార్టీని గెలిపించి తమకు మెరుగైన పాలన, తమ సమస్యలకు ఏదో పరిష్కారం రాకపోతుందా అని ఎదురుచూస్తుండే ఆశాజీవులుగా మిగిలిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కొన్ని వాగ్దానాలు చేసింది. గెలిచిన తర్వాత ఆ వాగ్దానాలను అమలు చేయడానికి తలక్రిందులు అవుతోంది! బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల మీద వడ్డీలు కట్టడం, అలాగే అప్పులో కొంతభాగం తీర్చడంలో ఆర్థిక వెసులుబాటు లేకుండా పోయింది. రైతాంగం అప్పులు మాఫీ చేయడానికి ఎంత ఇబ్బందిపడ్డారో చూసాం. ఈ రుణ మాఫీ సైతం రైతులు అందరికీ చేయలేకపోయారు. ఇక కౌలు రైతుల రుణాల సమస్య తీవ్ర సవాలుగానే ఉంది. కాంగ్రెస్ ఏడాది పాలనలో కౌలు రైతులు కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ మధ్యే ఇందిరా పార్కులో జరిగిన పబ్లిక్ హియరింగ్ (%ూబఎశ్రీఱఛ ఎఱుతీఱఅష్ట్ర%)లో అలా భర్తలను కోల్పోయిన మహిళలు కళ్ళనీళ్ళు పెట్టుకొని తమ దీనగాథను మనసు చలించేలా చెప్పారు. సీనియర్ నాయకులు కోదండరెడ్డి నాయకత్వంలో ఒక కమిషన్ నేర్పాటు చేశారు. ఈ కమిషన్, బాధిత కుటుంబాలవారు ఎదుర్కొంటున్న సమస్యలు విని విశ్లేషించి, సమస్యల పరిష్కారానికి చేపట్టవలసిన చర్యల విషయ మై ప్రభుత్వానికి సముచిత సలహాలు ఇస్తుంది. మరి వాటిని ఎలా అమలు చేస్తారో వేచి చూడవలసిందే.రైతుల సమస్యకు అంతిమ పరిష్కార మార్గం స్వామినాథన్ కమిష న్ సిఫారసులు అమలుపరచడమే. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు కనీస ధరను, స్వామినాథన్ సిఫారసు మేరకు నిర్ణయించి, అమలు చేయడమే పరిష్కారం. పారిశ్రామికవేత్తలు తాము ఉత్పత్తి చేసిన వస్తువుకు ధర నిర్ణయించి మార్కెటులో అమ్ముతారు. రైతాంగానికి ఆ వెసులుబాటు లేకపోవడం వ్యవసాయరంగ దుస్థితికి మూలకార ణం. రైతుల దురవస్థలను తొలగించాల్సింది ఎవరు? ప్రభుత్వమే కదా. అది దాని విధ్యుక్త ధర్మం. ఆ బాధ్యతను నిర్వహించమనే పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రైతులు రాజీలేని పోరాటం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఈ సమస్యకు సరైన పరిష్కారంతో ప్రజల ముందుకు వస్తుందా అన్నది ఆ పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఈ దేశంలో నయా ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీయే కదా? ఆ నమూనాని ఇప్పటి కేంద్ర ప్రభుత్వం అత్యంత వేగంగా అమలుచేస్తున్నది.